APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



భగ్గుమన్న బంగారం ధరలు

2లో



ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 12-04-2025 | సంపుటి : 15 | సంచిక : 255 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## విధ్వంసం, దృష్టి మళ్లింపు
# ఇదే రేవంత్ పాలన



- తెలంగాణ భవన్‌లో పూలే జయంతి
- హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం
- కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ సీఎం రేవంత్ రెడ్డే నని ఆరోపణ
- ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్‌కు ఆజ్యం
- ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ కంపెనీ బ్రోకరిజం
- మాజీ మంత్రి కేటీఆర్

**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 3డీ మంత్రంతో (మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం) పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పా-రు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీ-యూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. ఈ స్కామ్ బీజేపీ ఎంపీకి భాగం ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్‌కు చేస్తున్నారని ఆరోపించారు. చేసిందన్నారు. అందుకుగాను ఆ కంపెనీ కి రూ170 కోట్లు లంచం ఇచ్చారన్నారు సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను

మిగతా 2వ పేజీలో...

# ఔట్ సోర్సింగ్!

- పొదుపు చర్యలకు కాంగ్రెస్ సర్కారు శ్రీకారం
- వివిధ శాఖల్లో వందల మంది ఉద్యోగులకు ఉద్వాసన
- తాజాగా వాణిజ్య పన్నుల్లో వంద మందిపై వేటు
- గత నెలలోనే తొలగింపు తొలి జాబితా రూపకల్పన
- ఖర్చు తగ్గించుకునే పనిలో రేవంత్ ప్రభుత్వం



**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :**
ఈ ఏడాది ప్రారంభంలో ప్రభుత్వ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం సాధ్యం కాదని, అలా చేస్తే న్యాయపరంగా ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. ఉద్యోగుల తీసివేత కార్యక్రమం మొదలైంది. రాష్ట్రంలో గత పాతిక సంవత్సరాలు గా సర్కారీ ఉద్యోగులతో సమానంగా చాకిరీ చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రతకు ముప్పు వాటిల్లుతోంది. ఇప్పటికే ఉద్యోగ భద్రత లేకుండా బిక్కుబిక్కుమంటూ బతుకు వెళ్లదీస్తున్న వీరిపై కాంగ్రెస్ సర్కార్ కత్తికట్టింది. ప్రభుత్వ విభాగాల వారీగా కుదింపు చర్యలు మొదలయ్యాయి. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల్ని వదిలించుకున్న విధంగానే వీరిని కూడా ఇంటికి సాగనంపే కార్యక్రమం దశలవారీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు కనిపిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా గడచిన పాతిక సంవత్సరాలుగా శాశ్వత ఉద్యోగ నియామకాలు లేకపోవడం, సాంకేతిక పరంగా ప్రభుత్వ ఉద్యోగులు ఆ స్థాయిలో పనిచేసే సత్తా లేకపోవడం వంటి కారణాలతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై ప్రభుత్వం ఆధాంపడుతోంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ లేదా సంబంధిత శాఖల ద్వారా గతంలో క్లరికల్ స్టాఫ్, టైపిస్టులు, ఆపరేటర్లను నియమించుకునేది. ప్రపంచీకరణ విధానాలు, ప్రైవేటీకరణ పెరగడంతో శాశ్వత నియామకాల


మిగతా 2వ పేజీలో...

# సభకు అనుమతిప్పించండి!

- హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ నాయకత్వం
- ఎల్కతుర్తి సభకు అనుమతికి ఆదేశాంచాలని పిటీషన్
- అభ్యంతరాలేమి ఉన్నాయో తెలపాలని ఆదేశం
- రజతోత్సవ సభపై 21న నిర్ణయిస్తామన్న హైకోర్టు

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో తలపెట్టిన బహిరంగ సభ అనువ-ంతులపై నిర్ణయాన్ని 21వ తేదీన వెల్లడిస్తామని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో తలపెట్టిన బహిరంగ సభ అనుమతులపై నిర్ణయాన్ని 21వ తేదీన వెల్లడిస్తామని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఎల్కతుర్తి సభ అనుమతులకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ

మిగతా 2వ పేజీలో...



# పూలే మార్గం అనుసరణీయం

- సీఎం రేవంత్ రెడ్డి
- పూలే స్ఫూర్తితోనే ప్రజా ప్రయోజన కార్యక్రమాలు
- అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీవర్గీకరణ
- బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆమోదం
- మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు
- ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతిభవన్, ప్రజాభవన్ గామార్పు



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**
మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పూలే 198వ జయంతి (ఏప్రిల్11) సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శ-నీయమన్నారు. సామాజిక

మిగతా 2వ పేజీలో...



## అభివృద్ధి.. వారసత్వం లక్ష్యంగా పయనం

- 2036 ఒలంపిక్స్ కోసం భారత్ యత్నం
- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా

2లో



## పదేళ్లలో లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

- ఫార్ములా రేస్ కేసులో కెటిఆర్ అరెస్ట్ కాక తప్పదు
- కెసిఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది

మిగతా 2వ పేజీలో...

# పూలే విగ్రహం కోసం కవిత పోరాటం!

- అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు లక్ష్యం
- సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు-కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు

మిగతా 2వ పేజీలో...





## నదిలో కుప్పకూలిన హెలికాప్టర్

- టెక్ సిఇవో కుటుంబం మృత్యువాత


**న్యూయార్క్ :**
అమెరికాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. న్యూయార్క్‌లో ఓ పర్యటక హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ నదిలో కుప్పకూలిన ఘటనలో ఓ టెక్ కంపెనీ సీఈఓ, ఆయన కుటుంబం దుర్మరణం పాలయ్యింది. అమెరికా కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం ఈ ఘటన

మిగతా 2వ పేజీలో...

# తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

- రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటన

**చెన్నై- నీలగిరివార్త :**
మరోమారు తమిళనాట అన్నాడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు కుదిరింది. ముందు అనుకున్నట్లుగా బిజెపి అధ్యక్షుడు అన్‌ఆమలై తప్పుకోవడం..పొత్తు కుదరడం చకచకా సాగాయి. వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ- చేయనున్నట్టు- చెప్పారు. అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పా-రు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం



చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజక వర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై

మిగతా 2వ పేజీలో...



## బిసిల అభ్యున్నతికి కృషి చేస్తున్నాం

- టిడిపికి ముందునుంచీ బిసిలే వెన్నుదన్ను
- అగరిపిల్ల వడ్లమాలో బిసిలతో ప్రజావేదిక
- పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు
- కులవృత్తుల వారికి అండగా నిలిచామన్న సిఎం చంద్రబాబు

2లో

నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
శనివారం
12- 04- 2025

## దేవుళ్లను కించపర్చేలా రవి, సుధీర్ స్కిట్

**హిందూ సంఘాల హెచ్చరికలు**

**హైదరాబాద్- నీలగిరివార్త:** బుల్లితెర నటులు యాంకర్ రవి, సుడిగాలి సుధీర్ చేసిన స్కిట్ ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. ఓ టీవీ షో సందర్భంగా వారు చేసిన స్కిట్‌పై హిందూ సంఘాల ప్రతినిధులు భగ్గుమన్నారు. హిందూ దేవుళ్లను అవహేళనం చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. హిందువుల మనోభావాలను రవి, సుధీర్ దెబ్బ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హిందూ సంఘం నేత కేసరెడ్డి.. యాంకర్ రవికి ఫోన్ చేసిన మాట్లాడిన ఆడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. దేవుణ్ని పేరితో డ్రామాలు చేయడం తగదంటూ రవిని ఆయన హెచ్చరించారు. దేవుళ్లను కించపరుస్తూ స్కిట్లు చేయడం ప్రతి ఒక్కరికీ ఫ్యాషన్ అయిపోయిందంటూ మండిపడ్డారు. అయితే హిందూ దేవుళ్లను తామెక్కడా కించపరచలేదని యాంకర్ రవి తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి సినిమాకు సంబంధించిన సీన్లనే తాము రిక్రియేట్ చేసినట్లు చెప్పారు. కొత్తగా తాము చేసిందేమీ లేదన్నారు. స్కిట్ సమయంలో అక్కడున్న వారంతా చెప్పులు, షూలు తీసి మరీ చిత్రీకరించామని యాంకర్ రవి చెప్పుకొచ్చారు. అయినా కేసరెడ్డి మాత్రం మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దంటూ ఘాటుగా హెచ్చరించారు.

## టెట్ షెడ్యూల్ విడుదల

**జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు**

**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

- **గౌలిగూడ నుంచి తాడ్‌బన్ ఆంజనేయ మందిర్ వరకు ర్యాలీ**
- **భారీగా పోలీస్ బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్- నీలగిరివార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శనివారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. హనుమత్ జయంతి శనివారం రావడంతో మరింత కోలాహలం నెలకొనుంది. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని పలు కీలక ప్రాంతాల గుండా తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. శోభాయాత్ర మార్గం పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్‌కోటి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీఓ టవర్స్, బన్సీలాల్‌పేట్ రోడ్, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట్ రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీఓ జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపీరియల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది. ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్‌ఫ్లై ఓవర్, ప్రకాశ్ నగర్‌ఫ్లై ఓవర్, పారడైజ్ ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సాంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**రాజన్నసిరిసిల్ల- నీలగిరివార్త:** ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి మాట్లాడుతూ ప్రగతి భవన్‌కు జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకల్ని సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేద్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కో గజం భూమికీ కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు- అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక అప్పు ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు.

## తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

**మొదటిపేజీ తరువాయి..**

చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటు-చేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

## పూలే విగ్రహం కోసం కవిత పోరాటం!

**మొదటిపేజీ తరువాయి..**

- చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి.. వారసత్వం లక్ష్యంగా పయనం

- **2036 ఒలంపిక్స్ కోసం భారత్ యత్నం**
- **విపక్షాలది కుటుంబ రాజకీయం**
- **వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం**
- **వారణాసిలో అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం**
- **ఇటీవలి అత్యాచార ఘటనపై ఆరా**

**వారణాసి- నీలగిరివార్త:** భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోదీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో



రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికే పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

- **ఇందుకు అనుగుణంగా డిపిఆర్ సిద్ధం చేయాలి**
- **అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు- అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో



దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.),రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్- చాంద్రాయణ గుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ఖాన్‌పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ- డెవెలప్మెంట్అథారిటీని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.

# బిసిల అభ్యున్నతికి కృషి చేస్తున్నాం

- **టిడిపికి ముందునుంచీ బిసిలే వెన్నుదన్ను**
- **అగరిపిల్ల వడ్లమాలో బిసిలతో ప్రజావేదిక**
- **పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు**
- **కులవృత్తుల వారికి అండగా నిలిచామన్న సిఎం చంద్రబాబు**

**ఏలూరు- నీలగిరివార్త :** టిడిపికి మొదటి నుంచీ వెన్నెముక బీసీ వర్గాలేనని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోడి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయని తెలిపారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నామన్నారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు- చేస్తున్నామని వెల్లడించారు. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ



ఇస్తామన్నారు. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తామన్నారు. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో భాగంగా సీఎం అక్కడికి వెళ్లారు. గ్రామంలో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటితో పాటు ఆయన పశువుల పాకను పరిశీలించారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన బత్తుల జగన్నాథం క్షౌరశాలను చంద్రబాబు పరిశీలించి ఆయనతో మాట్లాడారు. జగన్నాథం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన కిట్‌ను ఆయనకు సీఎం బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు సీఎంకు గొర్రె పిల్లను బహూకరించారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పార్థసారథి. సవిత, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

# విధ్వంసం, దృష్టి మళ్లింపు ఇదే రేవంత్ పాలన

**మొదటిపేజీ తరువాయి..**

తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వంతాకట్టు పెట్టిందన్నారు అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించిందన్నారు బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారని, ఆ ఎంపీకి రేవంత్ అనుచిత లబ్ధి చేకూరుస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నామని. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నామని చెప్పారు. హెచ్ సి యు లోని 400 ఎకరాలకు టీజీఐఐసీకి యజమాని కాదని తమది కాని భూమిని టీజీఐఐసీ తాకట్టు



పెట్టిందని కేటీఆర్ వివరించారు. మోసపూరిత భూమిని తాకట్టుపెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింద న్నారు. ఆర్బీఐ నిబంసందర్భం పూలమాలవేసిధనలు పాటించకుండా 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటికేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నదన్నారు అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు అని రెవెన్యూ శాఖ చెప్పిందని అన్నారు. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారని మండిపడ్డారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీజీఐఐసీ ఎలాతాకట్టు పెడ్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పం దించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అన్నారు.

# ఔట్‌సోర్సింగ్!

**మొదటిపేజీ తరువాయి..**

స్థానే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగులకు అయితే జీతంతో పాటు భద్రత, పదవీ విరమణ సౌకర్యాలు కల్పించాల్సి రావడంతో పాలకులు ఔట్ సోర్సింగ్‌కే మొగ్గు చూపుతున్నారు. దీంతో పాతిక సంవత్సరాల నుంచి ఔట్ సోర్సింగ్ ద్వారా ప్రభుత్వ శాఖల్లో నియామకాలు చేస్తున్నారు. రాష్ట్రంలో పేపర్ రహిత ఈ పేపర్ పాలన నడుస్తోంది. ఈ పనులు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏజెన్సీల ద్వారా నియమించుకుంటున్నారు. తహాశీల్దార్ కార్యాలయాల్లో ధరణి ఆపరేటర్లు, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ పంచాయతీ ఆపరేటర్లను నియమించుకుంటున్న తెలంగాణ అంబేద్కర్ సచివాలయం లో కూడా కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు, సెక్షన్లతో పాటు పలు ప్రభుత్వ శాఖలలో కూడా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. రెవెన్యూ శాఖలో ధరణి వెబ్ పోర్టల్ సర్వీసులు ప్రారంభించిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో 600 మంది ఆపరేటర్లను నియమించారు. పొదుపు చర్యలు, జీతభత్యాల చెల్లింపుల్లో ఆదా చేసేందుకు సగం మందికి పైగా వదిలించుకోవాలనే నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చిందని సమాచారం. ఒకే విడతలో కాకుండా దశలవారీగా తొలగించాలని ప్రభుత్వం అంతర్గతం గా సర్క్యూలర్లు జారీ చేసింది. ఇలా రాష్ట్ర ప్రభుత్వంలోని 60 విభాగాలలో 1.20 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. వాణిజ్య పన్నుల కమిషనరేట్‌లో వంద మంది, రవాణా కమిషనరేట్‌లో 75 మంది, కార్మిక శాఖలో వంద మంది, బేవరేజేస్ కార్పొరేషన్‌లో 75 మందిని సాగనంపేందుకు గత నెలలో మొదటి జాబితాను రూపొందించిన జాబితా ప్రకారం సంబంధిత ఉద్యోగులను పిలిపించి, మీరు రేపటి నుంచి కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మీ సేవలను వినియోగించుకోవడం లేదని అధికారులు వారికి సమాచారం ఇస్తున్నారు. ఒక వేళ నియమించు కోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే మళ్లీ అవకాశం కల్పిస్తామని, ప్రత్యామ్నాయంగా ఉద్యోగం చూసుకోవాలనిచెప్పి పంపేస్తున్నారు పది ఇరవై సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, ఉన్నఫళంగా తొలగిస్తే ఎక్కడకు వెళ్లాలని మొత్తుకున్నా ఎవరూ ఉద్యోగం ఇవ్వరని చెప్పుకొన్నా అధికారులు వినిపించుకోవడం లేదని తెలుసున్నది. ఒక్కో ఉద్యోగికి స్థాయి ని బట్టి రూ.15వేల నుంచి రూ.20వేల వరకు వేతనాలు ఇస్తున్నా పనిచేశారు. చాలీచాలనీ వేతనాల తో పనిచేస్తున్న తమ పొట్టకొట్టడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం వాణిజ్య పన్నుల కమిషనర్ కార్యాలయంలో వంద మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇంటికి పంపించారు. ఇక నుంచి ఆఫీసుకు రావాల్సిన అవసరం లేదని వారికి చెప్పారు. గత పది సంవత్సరాలుగా బాధ్యతగా పని చేస్తున్నా ఏమాత్రం కనికరం లేకుండా పంపించారని ఒకరు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యోగ భద్రతపై ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కొన్ని డిమాండ్లు చేస్తున్నారు. టైమ్ స్కేల్,సమానపనికి సమాన వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు, హెచ్ఆర్ పాలసీ, చనిపోతే రూ.10 లక్షలుఎక్స్‌గ్రేషియా కల్పించడంతో పాటు సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో బహిరంగ సభ నిర్వహించి, మంత్రులను ఆహ్వానించారు. ఉద్యోగ భద్రతకు ఈ సమావేశంలో హామీ ఇవ్వడమే కాకుండా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామనీ చెప్పారు. ఈ ఏడాది ప్రారంభంలో ప్రభుత్వ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం సాధ్యం కాదని, అలా చేస్తే న్యాయపరంగా ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. ఉన్న ఉద్యోగం ఏమో కానీ వారి ఆశలు ఆవిరి అయ్యేలా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తీసివేత కార్యక్రమం మొదలైంది. గత నెల నుంచే శాఖలవారీగాకసరత్తు ప్రారంభమైంది కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఈ విషయం తెలిసి,సంబంధిత ఉన్నతాధికారుల కు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వాపోతున్నారు.

## భగ్గుమన్న బంగారం ధరలు

- **మేలిమి బంగారం రూ.96,450కు చేరిక**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడికి పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.6250 పెరిగి శుక్రవారం రూ.96,450కు చేరింది. సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.96,430 స్థాయి వద్ద ట్రేడయ్యింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాము) బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇంట్రాడేలో 3,237 డాలర్లకు చేరుకుంది. దీన్ని అనుసరించి దేశీయంగా 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు ) బంగారం ధర రూ.96 వేల మార్కు దాటింది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.96 వేలు పలుకుతోంది. వెండి కిలో రూ.95,500 పలుకుతోంది. వాణిజ్య యుద్ధ భయాలతో ఏప్రిల్ 2న బంగారం ఔన్సు అంతర్జాతీయంగా 3200 డాలర్లను తాకింది. తర్వాత లాభాల స్వీకరణతో కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే, ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం కొనసాగించారు. ఈ పరిణామాలు వాణిజ్య, ఆర్థిక అనిశ్చితులకు కారణమయ్యాయి.

## సభకు అనుమతివ్వండి!

**మొదటిపేజీ తరువాయి..**

హైకోర్టును ఆశ్రయించింది. ఎల్కతుర్తి సభకు అనుమతించేలా పోలీసులను ఆదేశాంచాలని బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటీషన్ ను హైకోర్టు శుక్రవారం విచారించింది. సభపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నాయో? తెలపాలని వరంగల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈనెల 17 లోగా అభ్యంతరాలపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశాలచ్చింది. ఒక వేళ పోలీసులు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వకపోతే 21వ తేదీన వాయిదాలో సభకు అనుమతి ఇస్తామని కోర్టు వెల్లడించింది. తదుపరి విచారణను ఈనెల 21వ తేదీకి వాయిదా వేసింది.

## పూలే మార్గం అనుసరణీయం

**మొదటిపేజీ తరువాయి..**

కార్యకర్తగా,వర్ణ వివక్షకు వ్యతిరేకం గా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడ ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహాత్మాజ్యోతిబా పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందన్నారు. అంతేగాకుండా మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు.మహిళాశక్తి పాలసీ ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, వారి పేరిట పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇలా ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అయిదు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు కూడా మహిళల పేరు మీద ఇవ్వడం జరుగుతుందన్నారు.

## నదిలో కుప్పకూలిన హెలికాప్టర్

**మొదటిపేజీ తరువాయి..**

చోటు-చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. జర్మనీకి చెందిన దిగ్గజ సీమెన్స్ కంపెనీ స్పెయిన్ విభాగ అధిపతి, సీఈఓ అగస్టన్ ఎస్కోబార్ తన కుటుంబంతో కలిసి న్యూయార్క్ పర్యటనకు వచ్చారు. వీరు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హడ్సన్ నది మీదుగా వెళ్తున్న సమయంలో ప్రమాదానికి గురైంది. గింగిరాలు తిరుగుతూ నదిలో తలకిందులుగా పడిపోయింది. అనంతరం మంటలు చెలరేగడంతో హెలికాప్టర్‌లో ఉన్న ఆరుగురు మృతి చెందారు. వీరిలో ఎస్కోబార్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలతో పాటు పైలట్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గురైన బెల్ 206 చాపర్‌ను న్యూయార్క్ హెలికాప్టర్ టూర్స్ విభాగం సైట్ సీయింగ్ కోసం వినియోగిస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలంలో బోట్ల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ తలకిందులుగా పూర్తిగా నీళ్లలో కూరుకుపోయిందని వెల్లడించారు. గాల్లో ఉండగానే హెలికాప్టర్‌లోని ఒక భాగం విరిగిపోయిందని అధికారులు పేర్కొన్నారు.

## పదేళ్లలో లూటీ చేసినకెసిఆర్ కుటుంబం

**మొదటిపేజీ తరువాయి..**

కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం

12-4-2025



## సాక్షి పత్రిక విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### ఏపీయుడబ్ల్యూజే డిమాండ్



**మార్కాపురం, ఏప్రిల్ 11 నీలగిరి వార్త:**
పల్నాడు జిల్లాలో వాస్తవాలను ప్రచురించిన సాక్షి పత్రిక విలేకరులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సీనియర్ పాత్రికేయులు ఓ ఏ మల్లిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో సాక్షి విలేకరులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని కోరుతూ ఎపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు మార్కాపురం ప్రెస్ క్లబ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసనప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా ఓరుగంటి మల్లిక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై, విలేకరులపైన అమానుషంగా దాడులు జరపడం, కేసులు నమోదు చేయడం దారుణమని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసి జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడం జర్నలిజానికి సంకెళ్లు వేయడమేనని అన్నారు. ప్రజాస్వామ్యం పరిహాసం కాకుండా ఇప్పటికైనా విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఏపీయుడబ్ల్యుజే నాయకులు జి ఎల్ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియాఅసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె బాజివలి, జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు ఎస్ కె అన్ను, ఎపియుడబ్లూఎఫ్ నాయకులు వెన్నా శ్రీనివాస రెడ్డి, ఎమ్ప్రిజె శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె బాబు, ఎపియుడబ్లూజే నాయకులు ఎస్ కె మహబూబ్ భాష, సయ్యద్ షాకీర్ హుస్సేన్, వేసపోగు రాజు, ఆదినారాయణ, మల్లికార్జున, నరేంద్ర , కల్లూరి వెంకటేశ్వర్లు, తిప్పనబోయిన మల్లికార్జున తదితరులుపాల్గొన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు అందజేశారు.

## సుడిగాలి పర్యటనలో బిఆర్ఎస్ నాయకుడు





**నీలగిరి వార్త ప్రతినిధి అదిలాబాద్ :**
జిల్లాలోని బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ శుక్రవారం నాటి దినచర్య సుడిగాలి పర్యటనల తలపిస్తుంది. ఉదయం పూజ కార్యక్రమాలు మొదలు పలువురి వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మధ్యానం జన్నారం మండలంలో శ్రీ భక్త ఆంజనేయ దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వారు వివిధ ప్రమాదంలో గాయపడిన వారి గృహాలకు నేరుగా వెళ్లి పరామర్శించారు. సాయంత్రం నిర్మల్ కేంద్రంగా నాయకులతో కలిసి వరంగల్ మహా సభకు సంబంధించి ఏర్పాట్లు గురించి నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు..

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**హైదరాబాద్ నీలగిరి వార్త (ఏప్రిల్ 11):**
సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ దూద్ బాయ్ బస్తీ లో జ్యోతి రావుపూలే జయంతిని పురస్కరించుకొని మెట్టు గూడా డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆదర్శ్ కుమార్ ఆధ్వ ర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా దిశా కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్, పాల్గొని జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కేఎం ప్రభుత్వ , నరేష్ మాదిగ, దేవుడు కుమార్ యుద్ధ వీరు, దూద్ బాయ్ బూత్ అధ్యక్షులు మహేష్, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యురాలు సరోజ , ఇతర బిజెపి నాయకులు, మహిళా నాయకురా లు, పాల్గొన్నవారు.

## వీర హనుమాన్ విజయాత్ర సందర్భంగా హైదరాబాద్‌లో రూట్ మ్యాప్ విడుదల చేసిన పోలీసులు




**కూకట్ పల్లి ఏప్రిల్ 11 నీలగిరి వార్త**
శనివారం రోజు జరగనున్న వీరహనుమాన్ విజయాత్ర నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు తెలియజేస్తూ రూట్ మ్యాప్ విడుదల చేశారు. గౌలిగూడ రామ్ మందిర్ నుండి తాడ్ బండ్ హనుమాన్ మందిర్ వరకు 12 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. ఉదయం 11 గంటలకు మొదలై రాత్రి 8 గంటల వరకు ర్యాలీ ఉంటుందని వారు తెలిపారు యాత్ర మార్గాల్లో ట్రాఫిక్ రద్దీకి అవకాశం ఎక్కువ ఉ ండడంతో ప్రయాణికులు వాహనదారులు ప్రత్యాన్మయ మార్గాలు వినియోగించుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పూలే దంపతుల ఆదర్శ విద్యా విధానం నీలగిరి వార్త ప్రత్యేక కథనం...



**కూకట్ పల్లి ఏప్రిల్ 11 నీలగిరి వార్త**
జ్యోతిబాపూలే తండ్రి గోవిందరావు జ్యోతిబాను మహారాష్ట్రలోని పూణే పాఠశాలలో చేర్చడానికి వెళ్లారు. అక్కడి బ్రాహ్మణ గుమాస్తా జ్యోతిబాకు ప్రవేశం ఇవ్వలేదు. శూద్రులకు చదువు నిషేధమన్నాడు. జ్యోతిబా కాలం బ్రాహ్మణులు తప్ప ఇతర కులాలవారు చదువు సంధ్యలను ఆశించే కాలం కాదు. పంతొమ్మిదవ శతాబ్దం నుండి బ్రాహ్మణ అధ్యాపకులు బ్రాహ్మణేతరుల చదువును కుతంత్ర పద్ధతులతో నిరుత్సాహ పరిచేవారు. వారిని చదువు మాన్పించేవారు.
అధికసంఖ్యాక కింది కులాలవారు చదువుకుంటే బ్రాహ్మణుల ఉద్యోగా వకాశాలు తగ్గుతాయని వారి ఉద్దేశం. ధాక్షి దాదాజి ప్రభు అనే సంప్రదాయవాద నాయకునికి బాంబే నేటివ్ ఎడ్యుకేషన్ సొసైటీలో పలుకుబడి ఉండేది. ఆయన కింది కులాల పిల్లలను బడుల నుండి తొలగించాడు. చదువులు మనిషిని నాస్తికులుగా మారుస్తాయి. తిరగబడేటట్లు చేస్తాయి. అని ప్రచారం చేసేవారు. హిందు పురాణాల ప్రకారం శూద్రులు చదువుకోడం పాపం.
బ్రాహ్మణులు తమ పాఠశాలల్లో సొంత కులస్తులకే సంస్కృతంలో చదువు చెప్పేవారు. దేవతల కథలు, పుక్కిటి పురాణాల రాతప్రతులే పుస్తకాలు. వాటిని రాజుల ప్రోత్సాహంతో పురుష బ్రాహ్మణులు రాసేవారు. బ్రాహ్మణులకే ఈ పుస్తకాలను చదివే అర్హత. ఇతరులు చదివితే తీవ్రంగా శిక్షించేవారు. ఉపాధ్యాయుల ఇళ్లలో, గుళ్లలో బడులు నడిపేవారు. భూస్వాములు తమ పిల్లల కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించుకునేవారు.
కొందరు పేద పిల్లలను అక్కడ చదువుకోడానికి అనుమతించేవారు. ముస్లిం లకు మరాఠీ, ఆంగ్ల భాషల్లో ఆసక్తి ఉండేది కాదు. తక్కువ సంఖ్యలోనైనా వారికి ఉర్దూ పాఠశాలలుండేవి. దళితుల, వెనుకబడిన కులాలవారి పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు లేవు. హిందువుల బడులకు ఈ పిల్లలను రానివ్వరు. అరుదుగా రానిచ్చినా ఈ పిల్లలను వేరుగా కూర్చోబెట్టేవారు. పలు సందర్భాల్లో ఒక తరగతిలో ఒక పిల్లవాడే ఉండేవాడు. పైతరగతి విద్యార్థులు కింది తరగతి పిల్లలకు చదువు చెప్పేవారు.
ఈ నేపథ్యంలో శూద్రుల, అతిశూద్రుల విముక్తికి విద్య ఆయుధమని జ్యోతిబా గుర్తించారు. నిచ్చెనమెట్ల కులవ్యవస్థ, అమాయకత్వ, పేదరికాల నిర్మూలన, సమానత్వ సాధనకు విద్యా వ్యాప్తి ద్వారా కృషిచేశారు. తన శ్రీమతి సావిత్రిబాయికి చదువు చెప్పారు. ఉన్నత చదువులు చెప్పించారు. చదువుల తల్లిగా మార్చారు. సావిత్రిబాయి భారతంలో 17 ఏళ్ల వయసులో ఉపాధ్యాయిని అయిన తొలి స్త్రీ. చిన్న వయసులో ప్రధాన ఉపాధ్యాయురాలయ్యారు.
బాలికలకు, స్త్రీలకు పాఠశాల ప్రారంభించిన తొలి గ్రామీణ ఉపాధ్యాయులకు జీతాలతో పాటు విద్యార్థుల ఉత్తీర్ణత, సామర్థ్యాలను బట్టి ప్రత్యేక భత్యం ఇవ్వాలి. వ్యవసాయదారుల పిల్లలకు ఉన్నత విద్యలో రాయితీలివ్వాలి. పేదలు, వెనుకబడ్డ తరగతుల విద్యార్థులకు ఉచిత గృహ వసతి కల్పించాలి. విద్య ప్రభుత్వ అధీనంలో ఉండాలి. ఈ సలహాలు, సూచనలను జ్యోతిబా తాను స్థాపించిన పాఠశాలల్లో అమలుచేశారు. విద్యార్థులకు పద్యగద్యాలలో ఉత్తరాలు రాయడం నేర్పారు. విలువల జీవితం గడపడానికి నీతి, నియమ నిబద్ధతల సామాజిక విద్య నేర్పారు. ఆంగ్లభాష ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.
వృత్తి నైపుణ్యతలను పెంచి అసహాయులను మేధోపరంగా ఉన్నతీకరించడంలో ఆంగ్లం కీలక పాత్ర పోషించిందని జ్యోతిబా అభిప్రాయం. ఆంగ్లేయ ప్రభుత్వంలో ఉద్యోగాలు సంపాదించడంలో ఆంగ్లవిద్య సహాయపడుతుందని నమ్మకం. అంటరానివారికి పాఠశాలలు నడపడానికి పూలే యూరోపియన్ల ఆర్థిక సాయం పొందారు. క్రైస్తవ విద్యా సంస్థలు దళితులకు విద్యా సౌకర్యాలు అందించాయి. పూలే ఆంగ్లేయుల విద్యాసేవలను మెచ్చుకున్నారు. ఆయన్ను అపార్థం చేసుకున్న బ్రాహ్మణులు జోతిబా క్రైస్తవం పుచ్చుకున్నారని దుష్ప్రచారం చేశారు.
18వ శతాబ్దంలో, భారత దేశ ఎగుడుదిగుళ్ల విద్యారంగ చరిత్రతో అనుబంధమున్న రాజా రాంమోహన్‌రాయ్, డేవిడ్ హేర్, విలియం కారేల పక్కన మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే నిలుస్తారు. బాలికల, అంటరానివారి విద్య, దళిత జనోద్ధరణ, మహిళా విముక్తి, సామాజిక విప్లవం మొదలగు రంగాల్లో పనిచేసిన మహాదేవ్ గోవింద రానడే, విష్ణుశాస్త్రి చిప్లున్కర్, గోపాల్ గణేశ్ అగార్కర్, ధోండే కేశవ్ కర్వే, పండిత రమాబాయి, మహాత్మా గాంధీల కంటే ముందు పుట్టినవారు జ్యోతిరావు, సావిత్రిబాయి.
దళిత ఉద్ధరణ, దళిత బాలికల, మహిళల విద్య, మహిళా విముక్తి, సామాజిక విప్లవం పూలే దంపతుల ప్రత్యేకతలు. దళితుల కోసం పూలే దంపతులు సర్వస్వం త్యాగం చేశారు. జీవితాలనే అర్పించారు.

## తల్లిపాలకు మించినది ఏదీ లేదు

**తల్లిపాల ద్వారా సర్వరోగ నివారణ**

**అమ్మ స్పర్శకు దూరం చేయవద్దు**

**నైటీలను వాడవద్దు**

**బిడ్డకు పాలు ఇవ్వడం కష్టతరంగా మారుతుంది**

**చీరలోనే తల్లి బిడ్డకు పాలిచ్చినట్లయితే స్పర్శ అనుభూతి పొందుతుంది**

**పుట్టబోయే బిడ్డలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే**

**తల్లి ఆరోగ్యంగా ఉంటే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది**

**వైద్య ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**





**దేవరకొండ నీలగిరి వార్త**
తల్లిపాలకు మించిన ఔషధం మరొకటి లేదని తల్లి క్షేమంగా ఉంటే బిడ్డ క్షేమంగా ఉంటుందని తల్లి బిడ్డ కోసం బలవర్ధక పదార్థాలను తీసుకొని ఆరోగ్యంగా ఉండి సంపూర్ణ ఆరోగ్య కరమైన బిడ్డకు జన్మనివ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పాల్గొన్న దేవరకొండ పట్టణంలోని జరిగిన మహిళా శిశు సంక్షేమ శాఖ నలగొండ పోషక జాతర అమ్మ పోషణ బిడ్డ లాలన పై ఐసిడిఎస్ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పోషణ అభియాన్ యొక్క ముఖ్య దృష్టి యుక్త వయసులో ఉన్న బాలికలు,గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, 0–6 సంవత్సరాల వయసు ఉన్న పిల్లల పోషకాహార స్థితి పై దృష్టి పెట్టడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత, బరువు పెరిగేలా ఈ పథకం కృషి చేస్తుంది అని అన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులపై ఈ పథకం దృష్టి సారిస్తుంది అని కలెక్టర్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు, తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. పోషకాహార లోపాలను అధిగమించడానికి అంగన్వాడి వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డీఎంహెచ్ఓ శ్రీనివాస్ రావు, ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో డానియల్ డాక్టర్ విజయ, షాలిని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రవి ప్రకాష్,,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీతాల కోసం 3 నెలలుగా ఎదురుచూపులు..

**అయినా ఇంకా అందని ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు**

**ఉపాధి ఫీల్డ్ హామీ అసిస్టెంట్ల పస్తులు!**





**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 11**

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పస్తులతో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు ఎక్కడా పొంతనలేదని, ఇందుకు తమ దుస్థితే నిదర్శనమని అంటున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలతో పనులు చేయించడం, సకాలంలో వేతనాలు అందించడంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా కూలీలతో పనులు చేయిస్తూ కేంద్రం నుంచి వీలైనంత మేరకు నిధులు రప్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. కానీ వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని చెప్తున్నారు.

**ఉపాధిలో ఫీల్డ్ అసిస్టెంట్లదే కీలక బాధ్యత**
ఉపాధి కూలీలకు ఎంత ఎక్కువగా పనులు కల్పిస్తే అంత భారీ మొత్తంలో నిధులు విడుదలవుతాయి. కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించే బాధ్యతలో ఫీల్డ్ అసిస్టెంట్లు కీలక భాగస్వాములు. వారికి నెలకు రూ. 10, వేలవేతనం. ఉపాధిపనుల్లో హరితహారం, డంపింగ్ యార్డులు, నీటి నిలువ పనులు, పండ్ల తోటల పెంపకం, నర్సరీల నిర్వహణ, చెరువులో పూడికతీత వంటి పనులను పర్యవేక్షిస్తుంటారు. ఇంత చేస్తున్న సకాలంలో వేతనాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గోడును మంత్రులకు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అమలుకు నోచుకోని పే స్కేల్ హామీ..**
ఉపాధి హామీ పథకంలో అదనపు ప్రాజెక్టు అధికారులు 2006 నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగానే పనిచేస్తున్నారు. తమను టార్గెట్లు విధిస్తూ పని భారం పెంచుతున్న ప్రభుత్వం పే స్కేల్ అమలులో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని ఏపీవోలు మండిపడుతున్నారు. 2024 ఫిబ్రవరి 02న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కాంట్రాక్టు విధానములో పనిచేస్తున్న ఏపీఓలకు పే స్కేల్ అమలు చేస్తామని హామీఇచ్చారు. ఏడాది దాటిన మంత్రి సీతక్క ఇచ్చిన హామీ అమలు కాలేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మార్కెట్ లో ధాన్యానికి సరైన ధర లేక ఆవేదనతో దాన్యరాశికి నిప్పు పెట్టిన రైతు బత్తుల లింగరాజు



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరి వార్త: ఏప్రిల్ 11**
మునగాల:ఆరుకాలం ఎంతో కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర రావట్లేదని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం రాశికి నిప్పు పెట్టిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన బత్తుల లింగరాజు అనే రైతు ఐదు ఎకరాలు కౌలుకు చేసి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు 70 బస్తాల ధాన్యం తీసుకురాగా.. అతి తక్కువ ధర 1600 రూపాయలు పలకడంతో పెట్టిన పెట్టుబడి కూడా సరిగా రాలేదని ఆవేదన చెందాడు. దీంతో తాను తీసుకొచ్చి కుప్ప పోసిన ధాన్యం రాశికి నిప్పంటిచ్చి తగలబెట్టాడు. ఆ రైతు మాట్లాడుతూ.. ఆరు నెలలుగా ఎంతో కష్టపడి ఐదు ఎకరాలు కౌలుకు చేశాను. ధర ఎక్కువ వస్తుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కి ధాన్యం తీసుకొస్తే ఖరీదు దారులు, కమిషన్ దారులు , మార్కెట్ అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండురోజులుగా అన్నం తినకుండా ధాన్యం రాశి వద్ద పడుకున్నానని బోరున విలపించాడు. కనీసం మద్దతు ధర కూడా రానీ ఈ ధాన్యం నాకు వద్దని ధాన్యం తగల పెడదామని నిప్పింటించానని పేర్కొన్నాడు. విషయం తెలుసుకున్న మార్కెట్ సిబ్బంది హుటా హుట్టిన వచ్చి నిప్పుని ఆర్పేసి రైతుతో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తామని నిప్పంటుకున్న ధాన్యాన్ని ఆర్పారు.

## అవార్డుల ఫంక్షన్‌కు ఆహ్వానించిన తెలంగాణ బేరి రామచంద్ర యాదవ్




శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

తేదీ 13 ఏప్రిల్ 20 25 ఆదివారం 9 గంటలకు బీసీ ఆరాధ్య దైవం బిపి మండల్ బిసి కమిషన్ చైర్మన్ బిపి మండల్ అవార్డ్స్ ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం కొరకు జంట నగరాల నుండి యే గాక 33 జిల్లాల నుండి బీసీ ప్రముఖ నాయకులను అభిమానులను ముఖ్య కార్యకర్తలను ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా అన్న మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ని గౌరవప్రదంగా మండల ఫంక్షన్ అవార్డ్స్ కు ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ తలసాని తో మాట్లాడుతూ తప్పనిసరి మీ మిత్ర బృందం కార్యకర్తలు అభిమానులు అందరితో కలిసి అవార్డు ఫంక్షన్కు వచ్చి జయప్రదం చేయాలని కోరడం జరిగింది. తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడ మర్యాదపూర్వకంగా నా మిత్రమండలి కార్యకర్తలు అభిమానులతో కలిసి వచ్చి మండల అవార్డుల ఫంక్షన్ సమావేశాన్ని విజయవంతం చేస్తామని చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆహ్వాన పత్రం ఇచ్చి శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బిసి సంఘం అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ అడ్వకేట్, శేరిలింగంపల్లి సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ కలిసి ఆహ్వానించడం జరిగింది.

వేదిక. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్
తేదీ. 13 ఏప్రిల్ 20 25 ఆదివారం
సమయం. 9 గంటలకు.

## మౌలిక హక్కులకై పోరాడిన గొప్ప సామాజికవేత్త జ్యోతిరావు పూలే: మేడ ప్రవీణ్






కూకట్ పల్లి ఏప్రిల్ 11 నీలగిరి వార్త

జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి మేడ ప్రవీణ్ హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడ ప్రవీణ్ మాట్లాడుతూ అన్నగారిన వర్గాలపై కొనసాగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి కుల మత వర్గాల లింగ వర్ణాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి విద్యను అందించిన గొప్ప వ్యక్తి జ్యోతి రావు పూలే అని ఆయన అన్నారు. మౌలిక హక్కులకై పోరాడిన గొప్ప సామాజికవేత్త జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాజమౌళి మాజీ సర్పంచ్ ఆర్షం బలరాం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నదునూరి రఘు మాదిగ ఆర్షం మధు కర్ సిలువేరు శ్రీనివాస్ ఆర్షం మధు జర్నలిస్ట్ వంగవీటి ప్రభాకర్ జర్నలిస్ట్ మధు మందపల్లి సుధాకర్ అంకతి రాజు తుప్పరి రమేష్ ఆర్షం చిరంజీవి నద్దునూరి సంధ్య కుల పెద్దమనిషి ఆర్షం పరమయ్య తదితర నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది: కలెక్టర్ , ఎస్ పి




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం కలెక్టరేటలోని కాన్ఫరెన్సు హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, జిల్లా సంక్షేమ, వ్యవసాయ, పోలీస్ వివిధ శాఖల అధికారులతో మాదకద్రవ్య నిర్మూలనపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ , ఎస్ పి మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో, వసతి గృహాల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామాలలో పర్యటించే క్రమంలో మహిళా స్వయం సంఘాలు, అంగన్వాడి టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన చేపట్టాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాల నివారణలో భాగంగా వ్యవసాయ పొలాల్లో గంజాయి పండించడంపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.

జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని ఆయన తెలిపారు . ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయదారులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకోవాలని ఆయన సూచించారు. రోడ్డు భద్రత పై మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడం, విద్యార్థులకు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రత పై అవగాహనా కలిగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించటం అందరి బాధ్యత అని, అప్పుడే ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,ఎ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ గౌడ్ , వ్యవసాయా అధికారి మోహన్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డివైఎస్ఓ హనుమంతరావు, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్ టీ ఓ వెంకట్ రెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి శంకర్ నాయక్, డి పి ఓ జయసుధ, మున్సిపల్ కమీషనర్ లు,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

11- 04 -2025 ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని, చందానగర్ లో గల డఫ్ అండ్ డమ్ (చెవిటి మూగ) స్కూల్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, విద్యార్థినీ విద్యార్థులకు ఫ్రూట్స్ మరియు బిస్కెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ ,భారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు మరియు ప్రథమ సామాజికవేత్త మహాత్మాపూలే అని కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు,మహిళో ద్ధరణకు కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా పూలే దంపతులు అని పూలే దంపతులు మహిళా విద్యకు మార్గదర్శకులు. 1848 లో పూణేలో మొదటి బాలిక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు వివక్షకు గురైన బడుగు బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యము కలిగించి వారి హక్కులపై పోరాడి, సాధికారిత కోసం కృషిచేసిన మహోన్నతుడు పూలే అని అన్నారు. సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆలోచించి, వారిలో చైతన్యం కలిగించారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. అనేక అనాథ శరణాలయాలను ఏర్పాటు చేసి,ఎందరికో ఆశ్రయం కలిగించారు. వితంతువులైన గర్భిణీ స్త్రీలకు పురుడుబోసి, వారి జీవితాలలో వెలుగులు నింపిన మహా మనీషి అని పేర్కొన్నారు. తన జీవితాంతం బడుగు బలహీన వర్గాలకు మరియు స్త్రీల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేసి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన చిరంజీవులు పూలే దంపతులు అని కొనియాడారు. నేటి యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ) సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయటమే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మెర్సీ, అధ్యాపకురాలు శోభా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీను, బాలరాజు, జనార్ధన్, జిల్ మల్లేష్, సుబ్బయ్య, చంద్రశేఖర్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన తెలుగు పంచాంగ క్యాలెండర్ విడుదల

శేరలింగంపల్లి నీలగిరి వార్త

సంవత్సర ఈ సంవత్సరం అనగా 2025 ఉగాది పండగ నాడు శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని దేవస్థానం తారానగర్ వారు ప్రత్యేక్య క్యాలెండర్ తెలుగు క్యాలెండర్ ఉగాది నుండి మల్లి వచ్చే ఉగాది వరకు క్యాలెండర్ విడుదల చేసామని ఆలయ పూజారి మాడ్గుల ప్రణీత్ కుమార్ శర్మ తెలిపారు. ఈ క్యాలెండర్ కు విశిష్ట ప్రత్యకత ఉందని తెలిపారు. బిఎఎ శ్రీ దివ్యజ్ఞా సిద్ధాంతి శ్రీ మహాకాల మందిరమ జోతిర్మయ్ మహాపీఠమ్ బోడుప్పల్ ఆధ్వర్యంలో విడుదల చేసామని ఆలయ పూజారి మాడ్గుల ప్రణీత్ కుమార్ శర్మ తెలిపారు. వివరాలకు ఈ శని వారం నాడు అమ్మ వారి మూల మంత్ర యాగం ఉంటుంది కనుక వివరాలు ఆలయ పూజారిని సంప్రదించ గలరు నూతన సంవత్సర పంచాంగ క్యాలెండర్ కు సహకరించిన భక్తులకు పూజారి ప్రత్యేక్య కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన భక్తులు వరుసగా ఎమ్ సత్య చంద్ర రెడ్డి ( ఈఓ),బికె రాఘవ రెడ్డి ( దర్మ కర్త), తాటికొండ శివరామ్ మల్లారెడ్డి (సిమెంట్), రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, యం స్వేత . జి సత్తిరెడ్డి, తారక రాజేష్, కె. వినోద్ కుమార్, దొంతి నాగరాజ్, దొంతి రాజు, నూకల వీరేశం, అగల్పటి అశ్విత, బద్రి వెంకట రాములు, బి. బుచ్చయ్య, రాధిక, శ్రీనివాస్, మానిక, సీమల దారి రాజు, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, కృష్ణ, లక్ష్మణ్ గౌడ్, అశోక్ కుమార్, రాంచందర్, సత్యనారాయణ, కృష్ణ, శివ శంకర్, రవికుమార్, రావుల శ్రీ నివాస్ , ఉదయ్ కిరణ్, విజయ లక్ష్మి నాగేష్, ప్రకాష్, అమృత్ సాగర్, ప్రభుచారి, వెంకటేశ్వర్లు, అమల్ కుమార్, కిరణ్ కుమార్, చంద్రశకర్, కృష్ణమూర్తి, గోపాల్, రవిందర్, వీ రేశం గౌడ్, నాగేష్, అనుదీప్, నూకల సంపత్ కుమార్, అభిరామ్, శ్రీకాంత్ రెడ్డి, వసంత్ కుమార్, వెంకట నారాయణ, రామిరెడ్డి, వేణుగోపాల్,




## ఘనంగా మహాత్మ జ్యోతి పూలే198 జయంతి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మహాత్మజ్యోతి బాపూలేలి 198 వ జయంతి సందర్భంగా చేవెళ్ల నవాబుపేట్ మండలంలో మహత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేనా, భీమ్ భరత్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ...!మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంస్కర్త అని, ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. పూలే సామాజిక కట్టుబాట్లను ఎదిరించి, కుల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి ఎక్స్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ ఎగ్బాల్ ఎక్స్ ఏఎంసీ వైస్ చైర్మన్ కర్ణం రఘు మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ యూత్ కాంగ్రెస్ మండల మండల అధ్యక్షుడు తలారి శేఖర్ మాజీ సర్పంచ్ పెంటయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనందం సంగమేష్ సురేష్ గౌడ్ ఈ మధ్య రాములు బందయ్య ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడు : కలెక్టర్ ప్రతీక్ జైన్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అన్నారు. మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు.సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిబిసిడి ఓ కే.ఉపేందర్, డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం, సిపిఓ వెంకటేశ్వర్లు, డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఏబిసిడిఓ, భీమరాజు, వసతి గృహాల సంక్షేమ అధికారులు, కలెక్టరేట్, బి.సి అభివృద్ధి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం.సిపిఐ రామకృష్ణ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మహాత్మ జ్యోతిరావు పూలే నూట తొంబై ఎనిమిదవ జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి సిపిఐ మండల కార్యాలయంలో సిపిఐ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి టి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శకత్వం ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు దళితుల పాలిట దీనబాంధవుడు అని జ్యోతిరావు పూలేను కొనియాడారు ఇదేవిధంగా ప్రతి సంవత్సరం జయంతి వర్ధంతి ఉత్సవాలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు . ఆయన ఆశయాల సాధన కోసం అనునిత్యం ఉద్యమాలలో ముందుండాలని పిలుపునిచ్చారు పూలే గారికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది




ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు కే.సుధాకర్ గోపి కొండల్ జే శ్రీనివాసులు సీనియర్ నాయకురాలు నరసమ్మ దేవేందర్ యాదవ్ నారాయణ ఏఐఎస్ఎఫ్ నితీష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## జ్యోతి రావు పూలే విగ్రహ ఏర్పాటు స్థలం పరిశీలించిన రేవంత్ రెడ్డి



కూకట్ పల్లి ఏప్రిల్ 11 నీలగిరి వార్త

హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో సామాజిక సంఘసంస్కర్త బీసీల ఐకాన్, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహన్నీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పూలే విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన చేశారు. పూలే జయంతి రోజు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి బీసీ సంఘాలు ధన్యవాదాలు తెలిపారు. మొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం అధికారికంగా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నాం అని బీసీ సమాజం ధన్యవాదాలు తెలుపుతుంది.గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం పెట్టకుండా బీసీలను అవమానించారు అని మాజీ సీఎం కేసీఆర్ కు హైదరాబాదులో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీలు ఎన్నిసార్లు కోరిన పట్టించుకోలేదు, కనీసం పూలే కు నివాళులర్పించలేదు. ఎన్నికల కోడ్ ముగియగానే పూలే విగ్రహ నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో రోడ్డు వెడల్పులో గాని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సచివాలయం,, అసెంబ్లీ, నెక్లెస్ రోడ్ మధ్యలో పూలే విగ్రహం ఉండేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## గొప్ప సామాజికవేత్త జ్యోతిరావు పూలే: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కూకట్ పల్లి ఏప్రిల్ 11 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల బస్సు డిపో వద్ద జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నగారిన వర్గాలపై కొనసాగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి కుల మత వర్గాల లింగ వర్ణాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి విద్యను అందించిన గొప్ప వ్యక్తి జ్యోతి రావు పూలే అని ఆయన అన్నారు. మౌలిక హక్కులకై పోరాడిన గొప్ప సామాజికవేత్త జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు మహిళలు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోషణ పక్షం'ను విజయవంతం చేయాలి




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పోషణ అభియాన్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 22 వరకు నిర్వహించే పోషణ పక్షం కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహి ళా, స్త్రీ శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, జి ల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ముఖ్యంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై, పోషణ ట్రాకర్ లో లబ్ధిదారుల రిజిస్ట్రే షన్లపై అవగాహన, పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్ర మాలు చేపట్టాలని, ఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమాల ఉద్దేశం అని అన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అ వసరాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డీడ బ్ల్యూఓ ,డీపీవో జయసుధ, డీఆర్డీవో శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, డి ఎఫ్ ఓ, జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ

### హాజరుకానున్న విమలక్క కంచ ఐలయ్య..



కూకట్ పల్లి ఏప్రిల్ 11 శనివారం రోజున నీరుకుళ్ళ గ్రామంలో గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో సావిత్రి బాయి పూలే- జ్యోతి రావు పూలే విగ్రహాల ఆవిష్కరణ మరియు బహిరంగ సభ జరగనుందని సాయంత్రం 5 గంటలకు బస్టాండ్ సెంటర్ లో నిర్వహించబడును. అని పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాజమౌళి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవ ప్రొఫెసర్ కంచ అయిలయ్య షెఫర్డ్, అరుణోదయ విమలక్క, విరాట పర్వం సినిమా దర్శకులు ఊడుగుల వేణు, సింగు చంద్రకళ , ప్రొఫెసర్లు, బహుజన వాగ్గేయకారులు మచ్చ దేవేందర్‌లు హాజరవుతున్నారు. అని ఆయన అన్నారు. కావున మూడు గ్రామాల ప్రజలు ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇదే ఆహ్వానంగా భావించాలని ప్రతీ ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాము. అని త్రిపుర గ్రామ ప్రజలను ఆయన కోరారు.

## వికలాంగుల హక్కుల కోసం మండల కమిటీ ఏర్పాటు



ముదిగొండ నీలగిరి వార్త ఏప్రిల్ 11.

ముదిగొండ మండలంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కమిటీ ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈ నెల 13న మందకృష్ణ మాదిగ ముదిగొండ మండలానికి రానున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేయబడింది. వికలాంగులందరూ ఐక్యతతో ఆయనకు ఘన స్వాగతం పలుకుదామని నిర్ణయించారు. అలాగే ప్రభుత్వం ఇంతకుముందు ప్రకటించిన హామీలు, ముఖ్యంగా రూ. 6000 పెన్షన్ పంపిణీ విషయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే, వికలాంగులు మరోసారి బలమైన పోరాటానికి సిద్ధంగా ఉండాలని సమావేశంలో నేతలు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పోరాట సమితి ఉపాధ్యక్షుడు ఇనుప ఉపేందర్ మాట్లాడుతూ, అందరూ సమగ్రంగా కలిసి ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు గుంజులూరి రాంబాబు మండలం నుండి 50 మందిని ఈ కార్యక్రమానికి హాజరుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు:ఇనుప ఉపేందర్, గుంజులూరి రాంబాబు, ఎస్కే సైదా ఫాశ, తుడుం రమాదేవి,పందుల రాములు,ఇనుప వెంకటరమణ, గుర్రం రాము,ఉసికల కోటయ్య,కట్టకూరి రాంప్రసాద్. ఎస్కే మీరా. ఎస్కే జరీనా బేగం. వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కమిటీ పని చేస్తుందని నేతలు స్పష్టం చేశారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన 9 మందికి రెండు రోజుల జైలు శిక్ష



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

నిన్నటి రోజున కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ నాగబాబు ఆధ్వర్యంలో జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన తొమ్మిది మంది వాహనదారులను ఈరోజు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి వీరికి రెండు రోజుల చొప్పున జైలు శిక్షణను విధిస్తూ తీర్పును వెల్లడించారు. దీనితో శిక్ష పడిన వాహనదారులను పోలీసులు హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు దోహదపడతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని,మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

## ఇల్లందు సబ్ డివిజన్ పోలీసులకు ఉచిత కంటి పరీక్షలు



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 11:

ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు ఆఫీసర్స్, సిబ్బందికి, కుటుంబ సభ్యులకు ఇల్లందు పాత బస్టాండ్ వద్ద గల అయిత ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షలు ఖమ్మం పట్టణానికి చెందిన మాక్స్ విజన్ వైద్యశాల డాక్టర్ శరత్, నరేందర్ ఆధ్వర్యంలో 80 మంది పోలీస్ వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఎవరికైతే కంటి సమస్యలు ఉన్నాయో వారిని గుర్తించి, ప్రథమ చికిత్స పరీక్షలు చేయించి, మేజర్ ప్రాబ్లం ఉన్న వారికి ఖమ్మంలో ఉన్న శరత్ మాక్స్ విజన్ డాక్టర్ ఆధ్వర్యంలో వారికి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, గుండాల సిఐ, టేకులపల్లి సబ్ డివిజన్ ఎస్సైలు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో కన్నుల పండుగగా రథోత్సవం

### పెద్ద రథంపై పురవీధులలో ఊరేగిన సీతారామ లక్ష్మణులు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

నగరంలోని రంగశాయిపేటలో గల చారిత్రక రామాలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉత్సవాల్లో ప్రధానమైన రథోత్సవం (పెద్ద రథంపై) శ్రీరామచంద్రమూర్తి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల చార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి విగ్రహాలను రథం పైకి చేర్చారు. హనుమాన్, గరుడ, హంస, శేష వాహనాలతో పాటు ఆంజనేయ, లక్ష్మణ సమేతంగా సీతారాములు పెద్ద రథంపై పురవీధులలో పర్యటించారు. పెద్దరథం ఆలయం నుండి బయలుదేరి భవాని శంకరాలయం, గాంధీ జంక్షన్, కటిక వాడ, కురుమ వాడ జెండా గద్దె నుండి తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారికి మంగళ హారతులు, కట్న కానుకలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టారు. భక్తులంతా శ్రీరామ నామాన్ని జపిస్తూ తాళ్లతో రథాన్ని ముందుకు లాగుతూ పులకరించిపోయారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరమ రామకృష్ణ శాస్త్రి, వద్దిరాజు శ్యాంసుందర్రావు కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఆలయ ఈవో ఎన్ వెంకట్రావు, శ్రీరామ కళ్యాణ ఉత్సవ కమిటీ బాధ్యులు, శ్రీరామ భజన మండలి సభ్యులు, మహిళా విభాగం బాధ్యులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నేతల పిలుపు



ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 11.

బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. ముదిగొండ మండలంలో గురువారం జరిగిన పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా రైతులకు రుణమాఫీ, రైతు బరోసా వంటి హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ, రజతోత్సవ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం "చలో వరంగల్" పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి గడ్డం వెంకట్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతు నాయకుడు పోట్ల ప్రసాద్, పచ్చ సీతారామయ్య, ఎర్ర వెంకన్న, బత్తుల వెంకట్రావు, సత్యనారాయణ రెడ్డి, భద్రయ్య తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించనున్న పాలిటెక్నిక్ కళాశాల భవనానికి శంకుస్థాపన

### ఘన స్వాగతం పలికిన విద్యార్థులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థుల ఉజ్వల భవితకు పాలిటెక్నిక్ బాటలు వేస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని పాలిటెక్నిక్ కళాశాలలో 28 కోట్లతో నూతనంగా నిర్మించనున్న భవనానికి శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు తో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలోని నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 55 నియోజకవర్గాలలో మొదటి విడతన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో వరంగల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఎంపీ తెలిపారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ లో ఇప్పటికే మమునూరు ఎయిర్పోర్ట్ తో పాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, నగర అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సమిష్టిగా కృషి చేస్తున్నామని తెలియజేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన పూర్వపు విద్యార్థులను ఎంపీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఈ.వి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్డిఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డా. శ్రీనాథ్

### తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్.

### %ూ=ణూ% నూతన కార్యవర్గం ఏర్పాటు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో తెలంగాణ రాష్ట్రంలోని సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (%ూ=ణూ%) అధ్యక్షుడు కార్తీక్ నాగుల పదవీకాలం ముగియడంతో వారి ఆధ్వర్యంలో ఇటీవల కొత్తగా నియమితులైన సీనియర్ రెసిడెంట్లతో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. %ూ=ణూ% రాష్ట్ర అధ్యక్షునిగా డా. శ్రీనాథ్ (జిఎంసీ భూపాలపల్లి) కార్యవర్గంలో జనరల్ సెక్రటరీగా డా. కరిష్మ (గాంధీ మెడికల్ కాలేజ్), ఉపాధ్యక్షులుగా డా. అఖిల్ (గాంధీ మెడికల్ కాలేజ్), డా. మోతే ప్రణయ్ (%=×మీా% ఆదిలాబాద్), డా. అరుణ్ కుమార్ (జిఎంసీ ఖమ్మం), డా. పవన్ కల్యాణ్ (జిఎంసీ నిజామాబాద్), అధికార ప్రతినిధిగా డా. కౌశిక్ (జిఎంసీ మహబూబ్నగర్) నియమితులయ్యారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి %ూ=ణూ% రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ సీనియర్ రెసిడెంట్ల సమస్యలను ప్రభుత్వాధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని, అవసరమైతే కార్యాచరణ చేపడతామని వారు హామీ ఇచ్చారు.

## జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాబ్ మేళాకి 23,238 మంది నిరుద్యోగులు హాజరు.
5,631 మందికి వెంటనే నియామక పత్రాలు అందజేత.
18 వేల రిజిస్టర్ చేసుకున్నారు 9046 మంది నిరుద్యోగులు ఫైనల్ రౌండ్ కి సెలెక్ట్. ఈ ప్రోగ్రామ్ సక్సెస్ కోసం ప్రయత్నం చేసిన అందరికీ థాంక్స్ చెప్పిన మంత్రి సురేఖ

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ గా ముగిసింది. ఈ జాబ్ మేళాకు ఊహించదానికంటే భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరైనారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అటవీ పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేయడం జరిగింది. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో గాను ఉపయోగపడతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల కళ్ళల్లో ఆనంద భాష్పాలతో కనిపించాయి. ఈ యొక్క జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువత కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా ఈ యొక్క జాబ్ మేళా సక్సెస్ కావడం జరిగింది. కాగా, ఈ జాబ్ మేళాలో మొత్తం 23,238 మంది నిరుద్యోగ యువత హాజరు కదా... 5,631 మందికి ఉద్యోగాలు లభించాయి. 18 వేల మంది రిజిస్టర్ చేసుకోగా 9046 మంది ఉద్యోగ అభ్యర్థికి ఫైనల్ రౌండ్కి షార్ట్ లిస్టు అయ్యారు. వీరికి మరొక పరీక్ష నిర్వహించి సెలెక్ట్ చేస్తారని ఆయా కంపెనీల నిర్వాహకులు తెలిపారు. అయితే, ఇంత సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరు అయి సంపూర్ణంగా వినియోగించుకో వడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మ%శీ% విజయవంతం కావడంకి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు చెప్పారు.

## వెలగొండ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన తహశీల్దార్



ముదిగొండ నీలగిరి వార్త, ఏప్రిల్ 11.

ముదిగొండ మండలంలోని అమ్మపేట గ్రామంలో ఉన్న వెలగొండ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ సందర్శించారు. నేటి నుంచి ప్రారంభమయ్యే స్వామి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండ్రి ట్రస్ట్ సభ్యులు, ప్రధాన అర్చకులు, గ్రామస్థులతో కలిసి ఆలయ పరిసరాలు పరిశీలించి, ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అన్నదాని పై దృష్టి సారించారు. ఈ సందర్శనలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు పవనాచార్యులు, గ్రామస్తులు నెల్లూరి ఉపేందర్ రావు, ఎండ్రపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు రమణ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శుభారంభం



ముదిగొండ నీలగిరి వార్త ఏప్రిల్ 11.

వెంకటాపురం గ్రామంలోని ఆర్.కే. ఫంక్షన్ హాల్లో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మనేని రమేష్ బాబు అధ్యక్షతన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తూ నియంత పాలన సాగిస్తోందని విమర్శించారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అభియాన్ను మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పాదయాత్రల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ఈ ఉద్యమం ప్రారంభించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, పసుపులేటి దేవేందర్, సామినేని వెంకటయ్య, పల్లిపాటి క్రిష్ణ, మల్లెల అజయ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుడి ఇంట్లో సన్న బియ్యంతో భోజనం చేసిన నాయకులు



ముదిగొండ నీలగిరి వార్త ఏప్రిల్ 11.

ముదిగొండ మండల పరిధిలోని గోకినపల్లి గ్రామానికి చెందిన గుగులోతు క్రాంతి దంపతులకు ప్రభుత్వం అందించిన 24 కిలోల సన్న బియ్యం లభించింది. ఈ ఆనందంలో వారు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ను తమ ఇంటికి ఆహ్వానించి సన్న బియ్యంతో భోజనం పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిన సన్న బియ్యం చాలా నాణ్యంగా ఉందని ప్రశంసించారు. సామాన్యుల ఇంటికి వచ్చి భోజనం చేయడం గొప్ప విషయం అని, ఇది తమకు గర్వకారణమని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమ్మినేని రమేష్ బాబు, పసుపులేటి దేవేందర్, సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య, భూక్యా ధర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలను సక్సెస్ లో సహకారాన్ని అందించిన 27వ డివిజన్ కార్పొరేటర్



చింతాకుల అనిల్ సత్కారం

శుక్రవారం నగరంలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, దనసరి సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య తో పాటు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, నగరంలోని పలు డివిజన్ కార్పొరేటర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేళాను సక్సెస్ చేయడంలో స్థానిక కార్పొరేటర్ అయిన చింతాకుల అనిల్ ను మంత్రి కొండ సురేఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం



▸ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్

ఎల్లారెడ్డి: దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...ఉచిత సన్న బియ్యం పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసు దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీ తో 80% శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొంటూ... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, అలాగే స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం పథకం అని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుందని ప్రజలంతా సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# బీఆర్ఎస్ రజితోత్సవ ఏర్పాట్లు ఘనంగా గంప గోవర్ధన్



బిక్కనూర్ ఏప్రిల్ 11 (నీలగిరి వార్త)

వరంగల్‌లో జరగనున్న భారత రాష్ట్ర సమితి రజితోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కామారెడ్డి మాజీ శాసన సభ్యుడు గంప గోవర్ధన్ తెలిపారు. బిక్కనూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రజితోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు విభిన్న గ్రామాల నుండి భారీగా ప్రజలను చేర్చే విధంగా ఏర్పాట్లు ప్రారంభించాం," అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ వార్డులను గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలు

వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ వార్డులను గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలు వార్డులలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలలో పాల్గొని పార్టీ ఆవిర్భావ నుండి ఇప్పటివరకు పార్టీ ఆవిర్భవించిన నుండి కేవలం నాలుగేళ్లలో జాతీయ పార్టీగా అవతరించిన పరిస్థితులను గుర్తు చేస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులను వివరిస్తూ కార్యక్రమాలను నిర్వర్తించడం జరిగింది ఈ సందర్భంగా శుక్రవారం రోజున 5 వ 6వ వార్డు 7వ వార్డు 8 వ వార్డు 18 వ వార్డు 13వ వార్డు 28వ వార్డు 20వ వార్డు లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమాలలో ప్రతాప రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయానికి మార్గదర్శి



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 11:

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం లోని ఎన్ టి పి సి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్,నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవాళ మనం మాట్లాడబోయేది భారతదేశం లోని ఒక గొప్ప సామాజిక ఉద్యమ కారుడు, విద్యా పురోహితుడు, సత్యం కోసం పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే.జ్యోతిరావు పూలే 1827లో మహారాష్ట్రలో జన్మించారు. తక్కువ వయసులోనే ఆయనకి బ్రాహ్మణాధిపత్యం, కుల వివక్ష పై బాధ కలిగింది. ఆయన భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల స్థాపించారు. అది ఒక విప్లవాత్మక అడుగు ఆయన "సర్వజన్ హితాయ, సర్వజన్ సుఖాయ" అనే తత్వాన్ని నమ్మారు. పేదలు, దళితులు, మహిళలకు విద్య, హక్కులు, గౌరవం కోసం జీవితాంతం పోరాడారు. ఆయన రచించిన "గులాం గిరి" అనే పుస్తకం సామాజిక స్వేచ్ఛకి బలమైన పిలుపు. జ్యోతిరావు పూలే ఆశయాలు మనకి ఇప్పటికీ ప్రేరణగా నిలుస్తున్నాయి. ఆయన జీవితం మనకి చెప్తోంది సమాజాన్ని మార్చాలంటే మనసు మారాలి, విద్య సైతం ఆయుధంగా మారాలి మహాత్మ పూలే సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమైనవి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సానపురి శ్రీనివాస్ రెండో డివిజన్ అధ్యక్షులు నాగభూషణం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెగడపల్లి రమేష్ బాబు కంది చంద్రయ్య ఎన్టిపిసి ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రేవెల్లి లక్ష్మణ్ రాములు మెరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిక్కనూర్ టోల్ ప్లాజా ఇష్టారాజ్యం

స్థానికులు, విలేకరుల నుంచి టోల్ వసూళ్లు

నిబంధనలు పాటించని సిబ్బంది

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం





భిక్కనూర్ ఏప్రిల్ 11 (నీలగిరి వార్త)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద నిబంధనలు పాటించకుండానే స్థానికులు, విలేకరుల నుంచి టోల్ వసూళ్లు చేస్తున్న టోల్ సిబ్బందిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం 20 కి.మీ పరిధిలో నివసించే వాహన దారులకు టోల్ ఫీజు మినహాయింపు ఉంటుంది. కానీ ఈ నియమాన్ని బిక్కనూర్ టోల్ సిబ్బంది గాలికొదిలేస్తున్నారు. స్థానికులు రోజూ తమ గ్రామాల మధ్య ప్రయాణిస్తుంటారు. అయినప్పటికీ, ప్రతిసారీ టోల్ చెల్లించాలని ఒత్తిడి పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ పరిస్థితి కారణంగా నెలకు కనీసం రూ.5,000 నుంచి రూ.6,000 వరకు ఖర్చవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టోల్ సిబ్బందికి నిబంధనలు తెలియవా? అనే ప్రశ్నలతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు జిల్లా విలేకరులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. వార్తల కోసం రోజూ మండలాల మధ్య ప్రయాణించాల్సి వస్తుండగా, ప్రతి సారి టోల్ చెల్లించాలని సిబ్బంది ఒత్తిడి పెడుతున్నారని తెలిపారు. గతంలో టోల్ యాజమాన్యం నుంచి సహకారం ఉండేదని, కానీ సిబ్బంది మారిన తరువాత వ్యవహారం పూర్తిగా మారి పోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యపై జిల్లా అధికారులు, ముఖ్యంగా కలెక్టర్, స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఈ వ్యవహారంలో జోక్యం చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు వాహనాలు నడిపించాల్సిన మాకు టోల్ మినహాయింపు ఉండాలి. కానీ మేము చెప్పినా వినిపించుకోరు. డబ్బులు ఇవ్వకపోతే గొడవలు పెడతారు, అని ఓ స్థానికుడు వాపోయారు. ఇటీవల టోల్ ప్లాజా వద్ద నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారా? లేక ప్రజలు ఇకనూ ఇబ్బందులు ఎదుర్కొంటారా? అనే సందేహం వ్యక్తమవుతోంది.ఖ

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

మహాత్ముల ఆశయ సాధనకు కృషి చేయాలి

కొండ దేవయ్య.. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం

పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు రాజన్న సిరిసిల్లా బీసీ సాధికారిత సంఘం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా బీసీ నేతలు నివాళులు అర్పించారు కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు ఆదర్శాలు సిద్ధాంతాలు చాల గొప్పయని భారత దేశంలోనే ప్రప్రథమ సామాజిక తత్వ వేత్త అని కులవ్యవస్థను అణచి వేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు వారి హక్కుల కొరకు నిరంతరం పోరాడి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఆర్థికంగా తదితర రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లారని కొండ దేవయ్య అన్నారు..

పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు రాజన్న సిరిసిల్లా బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ ఉద్యమ కారుడిగా సంఘ సంస్కర్తగా అనగదొక్కబడిన హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు కుల మత వర్గ వర్ణ విబేధాలు ఉండ కుండా ఉండాలంటే అన్నింటికి విద్యనే ముఖ్యమని భావించి తన సతీమణి సావిత్రీ బాయి పూలే ని బడికి పంపించారని పేదవారు విద్యను అభ్యసించుటకు ఉదయం రాత్రి పూట బడులను స్థాపించారని అంటరాని తనం రూపు మాపుటకు అనాథ బాలల పాఠశాలలకు వితంతుల కొరకు అనాథ బాలల కోసం వృద్ధుల కోసం ఎనలేని కృషి చేశారని ఎన్నో పోరాటాలు చేశారని నరేందర్ అన్నారు జయంతి కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ కనుకయ్య లింగంపల్లి దేవయ్య తూపుకారి సత్తయ్య ఇల్లందుల వెంకటేష్ రామస్వామి గౌడ్ ఉయ్యాల భూమయ్య ఎట్టము సాయికృష్ణ మ్యాన రాజేష్ నిమ్మగడ్డ శ్రీనివాస్ ఓన్నారపు దేవయ్య చెను హేలపతి ఎం.చందు ముద్రకోల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది

రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 11:

రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత అందరి పైన ఉన్నది కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధానం కార్యక్రమంలో భాగంగా రామగుండం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ మతతత్వ పార్టీ అయినా బిజెపి భారతదేశంలోని ప్రజలను తప్పుదారి పట్టిస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని ప్రజలకు వివరిస్తూ గాంధీ మార్గంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరునిపై ఉందని అందుకోసమే దేశంలోని ప్రజలను మేల్కొల్పడం కోసమే రాహుల్ గాంధీ, జై బాపు, జై భీమ్, జై సంవిధానం అనే నినాదంతో ప్రజలను మేలుకొలపాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆదేశించాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రతి నియోజకవర్గం లోని ప్రతి పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని గడపగడప తిరుగుతూ బిజెపి పార్టీ కుట్రపూరిత మత విద్వేషాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈసంపల్లి అంజుల్, మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్, 1,20,22బీ డివిజన్ల అధ్యక్షులు బొద్దుల శంకర్, సిరి శెట్టి సతీష్ గౌడ్, ఎండి అప్సర్ (బుతుల్), కాంగ్రెస్ పార్టీ బీసీ మరియు మైనారిటీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్, ఎండి యాసిన్,ప్ బంధారపు బుగ్గ రాములు గౌడ్, ఓదెల రాజమౌళి, సుధాగోని సతీష్ గౌడ్, సూరతార, ఎండి జబ్బర్, ఈదునూరి వెంకటస్వామి, కునారపు ప్రేమ్ కుమార్, ఎండి ముక్తార్, ఎండి యాసీన్, సానగొండ లక్ష్మణ్, లడ్డు, పందుల కృష్ణ, ఇంజపల్లి ప్రణీత్, పిల్లి సూరి, బాబు ఖాన్, బాబు బాయ్, గుర్రం అంజయ్య, ముత్తారం శ్రీనివాస్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బిఆర్ఎస్వి పోస్టర్ ఆవిష్కరణ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్రంలో మద్యానికి మంత్రి వున్నాడు కానీ విద్యకు మంత్రి లేడు.. బిఆర్ఎస్వి నాయకులు

వేములవాడ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ వేములవాడలోశుక్రవారం రోజున విద్యార్థుల తో కలిసి బిఆర్ఎస్వి పోస్టర్ ని ఆవిష్కరణ చేసారు. విద్యార్థుల పక్షణ నిరుద్యోగుల పక్షణ ఎల్లపుడు నిలిచేది బిఆర్ఎస్వి అని రాష్ట్రంలో పెండింగ్ లో వున్న ఫీజ్ రియాంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలిని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ధర్నలకు దిగుతాంని రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారుని వెంటనే విద్యా వ్యవస్తాను కాపాడవలసిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి పై వుందిని మాట్లాడారు.కార్యక్రమంలో తుమ్మల దిలీప్.ఎండి పర్వేజ్. రాకేష్ శివ విద్యార్థులు పాల్గొన్నారు..

# ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



సంఘుసంస్కర్త సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు బాపులే 199వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాన్ని ఘనముగా నిర్వహించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నరాల వెంకటరెడ్డి మాట్లాడుతూ మహాత్ముని ఆలోచనలను ఆనాడు సమాజంలో పేరుకుపోయిన సామాజిక రుగ్మతలపై మహనీయుని పోరాటాలను స్మరిస్తూ సమ సమాజ నిర్మాణానికి మన ఆ మహనీయుని ఆలోచనలను ప్రతి వ్యక్తి అవగాహన చేసుకుని ఉన్నతమైన సమాజాన్ని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎమ్.నాగరాజు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ చక్రధర్, జిల్లా కోశాధికారి ఎమ్. దేవరాజు ఉపాధ్యక్షులు యు.సాయిలు, అర్బన్ అధ్యక్షులు. కె.శ్రీనివాసరెడ్డి, అర్బన్ ట్రెజరర్ పవన్ కుమార్ , సంయుక్త కార్యదర్శులు రమణ కుమార్, అబ్దుల్ ఖాదిర్, శివకుమార్ క్లాస్ 4%ష్ట్ర% ఎంప్లాయిస్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి మఖ్బుల్, తదితరులు పాల్గొన్నారు.

# గుడి చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న గుడి చెరువులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నదని సమాచారం రాగా అట్టి మృతదేహాన్ని బయటకు తీసి చూడగా వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు ఉంటుంది దాదాపు నాలుగు నుండి ఐదు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చు ఆమెబ్లాక్ కలర్ టాప్ వేసుకుంది ఆమె యొక్క వివరాలు ఎవరికైనా తెలిసినచో వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరు. పోన్ ఇన్స్పెక్టర్ వేములవాడ టౌన్ 8712656413 లో సంప్రదించగలరు అని తెలిపారు.

# ఘనంగా ముగిసిన మల్కపేట రామాలయం బ్రహ్మోత్సవాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

స్వామివారి సేవలో కుటుంబ సమేతంగా తరించిన చల్మెడ లక్ష్మి నర్సింహారావు

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 8వతేదీ నుండి 11వ తేదీ శుక్రవారం వరకు ఘనంగా జరిగాయి.చివరి రోజు చైత్రమాసం శుక్లపక్షం శుక్రవారం రోజున లక్ష్మీదేవి అమ్మవారి తిరు నక్షత్రం సందర్భంగా అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకలో ఆలయ వ్యవస్థాపకులు చల్మెడ ఆనందరావు వారి కుటుంబ సభ్యులు చల్మెడ వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మండల నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన నామకరణ ఉత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మర్రిపల్లి కాంగ్రెస్ కార్యకర్త బోగ వేణు కూతురు నామ కారణం కార్యక్రమంలో ఆది శ్రీనివాస్

వేములవాడ మండలం మర్రిపల్లీకి చెందిన కార్యకర్త బోగ వేణు మౌనిక కూతురు కు నూతన నామకరణం ఉత్సవం కార్యక్రమం సిరిసిల్ల పట్టణం లో జరగగా మరి పెల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులతో వావిలాల వెంకటేశం ఇంట్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని వేణు మౌనిక కూతురును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంఘ స్వామి యాదవ్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మల్లేశం మరిపెల్లి ఏఎంసి డైరెక్టర్ మనుపాటి పరుశురాం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని ఎల్లయ్యగౌడ్ చింతలకోటి రాజు గౌడ్ వట్టిమల్ల శ్రీనివాస్ కొడం శ్రీనివాస్ బొగ మహేష్ మద్దిరాల నరేష్ తది తరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు ఈనెల 15వ తారీకు నుంచి నిర్వహించబోతున్నామని ఏబీవీపీ కామారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు మేరకు విద్యార్థుల పక్షాన ఏబీవీపీ ఎల్లప్పుడూ ముందు నిలుస్తూ ఉద్యమాలే కాకుండా ఇలాంటి నిర్మాణాత్మకంలో కూడా ఏబీవీపీ ఉన్నప్పుడు ముందుంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 9133176213,7075502187 ఈ నంబర్లకు సంప్రదించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ డి కన్వీనర్ అల్తాఫ్ కళామంచి ఇంచార్జ్ రాకేష్ సందీప్ సంజయ్ సాయి కిరణ్ పాల్గొన్నారు.